ప్రజాశక్తి
శుక్రవారం 29 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

సిఎం జగన్‌తో మాజీ మంత్రి బాలినేని భేటీ

- సిఎం ఎదుట అభ్యర్థుల ప్రతిపాదన
- వైపాలెంలో చంద్రశేఖర్
- దర్శిలో బూచేపల్లి,పశ్చిమాన మాజీ మంత్రి శిద్దారాఘవరావు
- మార్కాపురం,గిద్దలూరుపై కొంత అస్పష్టత

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

సిఎం జగన్‌తో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం భేటీ అయ్యారు. కొద్దిరోజులుగా ఈభేటీపై ఉత్కంఠ సాగుతోంది. అభ్యర్థుల ఎంపికపై కసరత్తు సాగుతోన్న తరుణంలో బాలినేని భేటీ కీలక ప్రాధాన్యత సంతరించుకుంది. అభ్యర్థులు ఖరారు కాని నియోజకవర్గాల్లో ఎవరిని పెట్టాలనే దానిపై బాలినేని తన జాబితాను సిఎం జగన్ వద్ద ప్రతిపాదించారు. కొన్ని ఖారరు అయ్యాయి. రెండు నియోజకవర్గాలపై స్పష్టత రావాల్సి ఉందని సమాచారం. ఒంగోలు నుంచి తానే పోటీచేస్తామని ప్రకటించారు. ఇక మిగతా నియోజకవర్గాల విషయానికి వస్తే వైపాలెం నియోజకవర్గానికి తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఎరును బాలినేని ప్రతిపాదించారు. దర్శిలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి దాదాపుగా ఖరారైనందున బాలినేని కూడా ఇక్కడ ఆయనే ప్రతిపాదించారు. కనిగిరిలో మరో బీసీని పెట్టాలని బాలినేని ప్రతిపాదించారని సమాచారం. అయితే సిఎం జగన్ మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రాకే మొగ్గు చూపారని సమాచారం. గిద్దలూరులో సత్య నారాయణరెడ్డి పేరును సూచించారని సమాచారం. మార్కాపురంలో శిద్దాకు సూచించారా? అనేదానిపై చర్చ 2లో

ఉధృతంగా సమ్మె

- సిఎంకు పోస్ట్‌కార్డులు పంపిన అంగన్‌వాడీలు
- మూడోరోజు విధులు బహిష్కరించిన మున్సిపల్ ఉద్యోగులు
- కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల దీక్షలు

చీమకుర్తిలో మోకాళ్ల కూర్చొని నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

సిఎం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అంగన్‌వాడీలు, సర్వశిక్ష ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. అనేక రంగాల్లో ప్రభుత్వపరమైన సేవలు స్తంభించిపోయాయి. రాష్ట్రప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. ఎన్నికలకు ముందు ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీలు అమలుకోసం ఇపుడు వీళ్లంతా సమ్మెలు చేస్తున్నారు. నాలుగున్నరేళ్లుగా పలుసార్లు వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదు. దీంతో అనివార్యంగా సమ్మెలోకి వెళ్లారు. అంగన్‌వాడీలు సమ్మెచేపట్టి రెండువారాలు దాటింది. వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. ఇప్పటికీ రాష్ట్రప్రభుత్వంలో చలనం లేదు. గురు వారమూ అంగన్‌వాడీలు నిరసన చేపట్టారు. ర్యాలీలు నిర్వహించారు. పోస్టాఫీసుల వద్దకు చేరుకుని సిఎం జగన్‌కు పోస్టు కార్డులు పంపారు. ఎందుకంటే అంగన్‌వాడీల సమ్మె సిఎం జగన్‌కు తెలి యదని మంత్రి చెప్పడంతో ఈ రూపంలో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.నిరసన శిబిరాల్లో అందరూ పోస్టుకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మున్సిపల్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మూడోరోజూ విజయ వంతంగా సాగింది. అన్ని కార్యకలాపాలు నిలిచి పోయాయి. ఒంగోలులో ధర్నా శిబిరంలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.మున్సిపల్ ఉద్యోగుల ఏకైక డిమాండు కాంటాక్టు పద్ధతిలోఉన్న తమను పర్మినెంట్ చేయాలన్నదే. ఎన్నికలకు ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీ ఇదే. సమానపనికి సమాన వేతనం అడుగుతున్నారు. సర్వశిక్ష ఉద్యోగులు కూడా కలెక్టరేట్ వద్ద దీక్షలు కొనసాగికొన సాగిస్తున్నారు. వీళ్లకు ఇచ్చిన హామీ 2లో

అంగన్‌వాడీల పోస్ట్ కార్డు ఉద్యమం

5లో

ఎన్యూమరేషన్‌లో వడపోత

8లో

చెవిలో పువ్వులతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సమస్యలు పరిష్కారం కోసం నగర పాలక సంస్థ ఉద్యోగులు. కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజు గురువారమూ కొనసాగింది. సమ్మెలో భాగంగా కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం వద్ద చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. సమ్మెనుద్దేశించి యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యే మాదిరిగా నెలకు లక్షలకు లక్షలు జీతాలు అడగం లేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. గత ఇరవైఐదు సంవత్సరాల నుంచి మున్సిపాలిటీని నమ్ముకొని పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం , కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఈసమస్యలపై మున్సిపల్

మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

అధికారులు, మంత్రులకు అనేక సార్లు విన్నవించినా వారు పరిష్కరించడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేని పక్షంలో కార్మికుల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శ్రామిక మహిళ జిల్లా కార్యదర్శి పి.కల్పన కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపి మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు కరోనా టైంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవచేశారని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు లేకపోతే అంటువ్యాధులు ప్రబలి ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. తక్షణమే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ రిప్రజెంటివ్ యూనియన్ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ కార్మికులు సమ్మెచేస్తూ 2లో

తుపాను కారణంగా పంటలు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి బాపట్ల

తుపాను కారణంగా పంటలు దెబ్బతిని నష్ట పోయిన రైతులను ఆదు కోవాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో రైతు కమిటీ సమావేశం గురువారం నిర్వహిం చారు.

మాట్లాడుతున్న వి. కృష్ణయ్య

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాల్లో వివిధ రకాలు పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ ఇప్పటి వరకూ పంట నష్టపోయిన రైతుల జాబితా ప్రకటించ లేదన్నారు. తుపాను తాకిడికి పూర్తిగా దెబ్బతిన్న బాపట్ల ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నష్టపరిహారం ప్రకటిస్తారని రైతులు ఆశపడితే వారికి నిరాశే మిగిలిందన్నారు. పంట నష్టపరిహారం గురించి ఎలాంటి ప్రకటనలు చేయక పోవడం ఏమిటని ఆయన 2లో

సిఎం జగన్‌తో మాజీ మంత్రి బాలినేని భేటీ

(మొదటిపేజీ తరువాయి)

సాగుతోంది. ఈరెండు నియోజకవర్గాల్లో అభ్యర్థులపై సిఎం జగన్ కొన్ని సూచనలు చేశారని సమాచారం. ఎక్కడ ఎవరిని పెట్టాలనేదానిపై కొంత స్పష్టత రావాల్సిఉంది. ఈరెండు నియోజకవర్గాల్లో ఒకచోట మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పేరు పరిశీలనలో ఉంది. బాలినేని ఒకచోట సూచించగా..సిఎం జగన్ ఆలోచన వేరుగా ఉన్నట్లు తెలిసింది. గిద్దలూరులో సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక్కడ అదే సామాజికవర్గం నేత మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు అవకాశం కల్పిస్తారా ?అనేదీ నేడు తేలిపోతుంది. ఇక్కడ అభ్యర్థిపై తర్జనభర్జనస సాగుతోంది. .దీనిపై ఈ భేటీలో స్పష్టతకు రానందున తుది నిర్ణయం తీసు కోలేదు. గిద్దలూరులోనా?లేక మార్కా పురమా? అనేదానిపై తర్జన భర్జన సాగుతోంది. ఈ రెండు స్థానాలపై శుక్రవారం తుది నిర్ణయం తీసుకోనున్నారు. భేటీపై బాలినేనితో మాట్లాడగా జిల్లాలో అభ్యర్థుల ఎంపిక, ఇళ్లస్థలాలకు నిధులు తదితర అంశాలను సిఎంతో చర్చించామన్నారు. రేపు జాబితా ఖరారవుతుందని చెప్పారు. తాను ఒంగోలు నుంచే పోటీచేస్తామన్నారు. ఇళ్లస్థలాల డబ్బులు ఐదురోజుల్లో వేస్తామని సిఎం జగన్ చెప్పారని బాలినేని వెల్లడించారు.

తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. ప్రభుత్వం ఇంత వరకూ పంట నష్టాన్ని స్పష్టంగా ప్రకటించలేదన్నారు. పంటలు నష్టపోయి అల్లాడుతుంటే నష్టపరిహారం ప్రకటించకపోవడం పట్ల రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. పంట నష్టపరిహారంపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే అన్నదాతలు ఆందోళనకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వి. వెంకట్రామయ్య అద్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్. వినోద్, కె.రామ కోటేశ్వరరావు, బండి శంకరయ్య, వి. కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఒకటే రెగ్యులరైజేషన్. ఇలా అన్ని రంగాల్లో ఇచ్చిన హామీలు అమలు కాలేదు. అమలు చేయాలనే ఆలోచనలోనూ కనిపించడంలేదు. అందుకే సమ్మెల్లోకి వెళ్లారు. సమ్మె పర్యావసానాలు కూడా పట్టడంలేదు. ఇదే ఆందోళన కలిగిస్తోంది.మున్సిపాల్టీల్లో అన్ని రకాల కార్యకలాపాలు నిలిచిపోయినా మంత్రులకు పట్టడం లేదు. జనం పాట్లుపట్టడంలేదు. ఎక్కడ పోటీచేస్తే గెలు స్తామనే వ్యూహాల్లో మంత్రులు, ముఖ్యనేతల భేటీలు వాడివేడిగా సాగుతున్నాయి. ఎన్నికల వ్యవహారాలు తప్ప ఇతర సమస్యలు ఏమీ పట్టడం లేదు.సమ్మె ఉధృతం పెంచారు.నేతల ఇళ్లను ముట్టడించారు.ఇంకా ఒత్తిడి పెంచేదిశగా అంగన్‌వాడీలు ఉద్యమ సన్నాహాల్లో ఉన్నారు. సమ్మెలోఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం ఎప్పుడు ఆలోచిస్తుందో చూడాలి.

కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పొదిలి

స్థానిక వైసిపి కార్యాలయంలో పొదిలి నగర పంచాయతీ వైసిపి అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో మార్కాపురం ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్ రెడ్డి జన్మదినవేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జూపల్లి ఏడుకొండలు, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, యక్కలి శేషగిరిరావు, జి.శ్రీను, పులగొర్ల శ్రీనివాసులు,మస్తాన్‌వలి, ఫిరోజ్, పేరం కోదండ రామిరెడ్డి,దోర్నాల చిన్న నారాయణరెడ్డి, మాదాలవారి పాలెం సహకార సంఘం అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పింఛను కానుక పంపిణీలో

ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

వైఎస్ఆర్ పింఛను కానుక నగదు పంపిణీలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి పొరపాట్లు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం ద్వారా గురువారం కలెక్టర్ మాట్లాడారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత పథకాలపై సచివాలయాల స్థాయిలో విస్తత అవగాహన, ప్రచారం నిర్వహించాలన్నారు. లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు.ప్రతి మండలంలో జరిగే కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో బాటప్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, చీరాల

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్. నాయకులు

ఎమ్మెల్యే కరణం బలరాం కష్ణమూర్తి, వైసిపి రేపల్లె ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్, వైసిపి వేమూరు ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, వైసిపసి అద్దంకి ఇన్‌ఛార్జి హనిమిరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ అర్జున్ రావు పాల్గొన్నారు.

అర్బన్ మార్కెట్లతో ప్రయోజనం : సిఎంఎం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెప్మా అర్బన్ మార్కెట్లను ప్రవేశ పెట్టినట్లు సిఎంఎం కే. ఎలిషా బాబు తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్‌ను గురువారం నిర్వహించారుఉ. ఈ సందర్భంగా ఎలిషా బాబు మాట్లాడుతూ అర్బన్ మార్కెట్లో

మాట్లాడుతున్న ఎలిషాబాబు

మహిళలు తమ ఇళ్లల్లో తయారు చేసిన పచ్చళ్లు, ఆహారోత్పత్తులు, వస్త్రాలు, ఎంబ్రాయిడరీ వర్క్, హ్యాండీ క్రాఫ్టస్, దుస్తులు, జ్యూట్ బ్యాగులు, గహాలంకరణ వస్తువులు, ఫ్యాన్సీ వస్తువులు విక్రయిస్తారని తెలిపారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్ ప్రతి నెల చివరి వారంలో మార్కెట్ నిర్వహిస్తారేని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమైక్య అధ్యక్షురాలు దొడ్డ భాగ్యలక్ష్మి, సిఒ కటాక్షం, డిఇఒ రెహమాన్, ఆర్‌పిలు పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో మున్సిపల్ కార్మికుల నిరసన

(మొదటిపేజీ తరువాయి)

నగరాలు గబ్బుకొట్టే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షుడు టి.శ్రీనివాసలు, యూనియన్ నాయకులు యు. రత్నకుమారి, కె.వెంకటేశ్వర్లు, డి. వెంకట్రావు, కె.మోహన్‌రావు, ఆర్.రాములు, ఎం.లక్ష్మీకాంతం,.నరసింహులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య, మౌలాలి మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం గిద్దలూరు ఏరియా కన్వీనర్ రామకష్ణ, సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాపయ్య, వెంకటయ్య,రవి,చంటయ్య రోజమ్మ పాల్గొన్నారు.

చీమకుర్తి : సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై కూర్చొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు,గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి.వీరాంజనేయులు ,నాయకులు బి.ఓబులేషు, రైతు సంఘం మండల కార్యదర్శి కె. చిన్నపురెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు కార్మికులకు మద్దతుగా మాట్లాడారు. ఈ ర్యక్రంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య,నాయకులు పద్మ, యోహాన్, ఏడుకొండలు, కోటేశ్వరరావు, చెన్నమ్మ, నరసయ్య, కల్యాణి, కోటేశ్వరి, సురేఖ, గోవిందు, దాసు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. కార్మికుల సమ్మెకు సిఐటియు నాయకుడు దగ్గుబాటి సోమయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు తిరుమలయ్య, సుబ్బరాయుడు, చెన్నకేశవులు, హిమాంసా, హరి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి : మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె. ఖాదర్‌వలి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చార్లెస్, మార్క్, గరటయ్య, దస్తగిరి, రమణమ్మ, ఈశ్వరమ్మ, దానియేలు, సిఐటియు నాయకులు ఎస్‌కె.బషీరా, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పొదిలి : ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ పొదిలి నగర పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. సమ్మెలో భాగంగా మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమను రెగ్యులర్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పొదిలి నగర పంచాయతీ నాయకులు సుబ్బయ్య, నరసింహం, కోటేశ్వరరావు, నాగేంద్రమ్మ, హజరత్తమ్మ, రాజయ్య పాల్గొన్నారు.

వార్డు మెంబరు రాజీనామా

ప్రజాశక్తి-బేస్తవారిపేట

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు 2024 ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకున్నట్టు ప్రకటించించారు. ఆయనకు మద్దతుగా బేస్తవారిపేట పంచాయతీ 11వ వార్డు మెంబర్ ఎర్రంశెట్టి అరుణ వార్డు సభ్యత్వానికి, వైసిపి సభ్యత్వానికి గురువారం రాజీనామా చేశారు.

విద్యార్థులకు అవగాహన

పొదిలి : స్థానిక విశ్వనాథపురంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు నేటి సమాజంలో విద్యార్థుల పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేటర్, పొదిలి ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ బండారు మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులకు విలువైన, అవసరమైన విషయాలను తెలియచేశారు ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ ముర్వల పార్థసారథి, వైస్ చైర్మన్ షేక్ నూర్జహాన్ బేగం, అధ్యక్షుడు కల్లం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి డాక్టరేట్

ప్రజాశక్తి-పొదిలి

మండలంలోని ఈగలపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడికి గౌరవ డాక్టరేట్ దక్కింది. జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మోక్షగుండం అనిల్ కుమార్‌కు విశాఖపట్నం ఆంధ్ర విశ్వ విద్యాలయం పిహెచ్‌డిని ప్రకటించింది. రసాయన శాస్త్ర విభాగంలో "గ్రీన్ హైడ్రో థర్మల్ సింథసిస్ స్ట్రక్చరల్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ నానో పార్టికల్స్ అండ్ దెయిర్ బయలాజికల్ అప్లికేషన్స్ అండ్ ఫోటో కాటలైటిక్ ఆక్టీవిటీస్" అనే అంశానికి సంబంధించి 2022 సంవత్స రానికి డాక్టరేట్ పట్టా అందజేశారు.

మర్రిపూడిలో 'ఆడుదాం,ఆంధ్ర'

పొదిలి : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించినప్పుడే మంచి ఆటగాళ్లుగా రాణిస్తారని మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి తెలిపారు.. మర్రిపూడిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. ఈ కార్య్కరకమంలో మర్రిపూడి గ్రామ సర్పంచి కదిరి భాస్కరరావు, కాకర్ల సర్పంంచి శివన్నారాయణ కో ఆప్షన్ మెంబర్ ఇజ్రాయిల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

బేస్తవారిపేట : పంటలను సాగుచేసిన ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని కోనపల్లి గ్రామంలో వేరుశనగ మొక్కజొన్న జొన్న పైర్లను పరిశీలించారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సి, సాంకేతిక వ్యవసాయ అధికారి షేక్ బాషా, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పదవ తరగతి ధ్రువపత్రము పోయినది

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పోతవరం గ్రామానికి చెందిన పులగొర్ల వెంకటేశ్వర్లు తండ్రి శ్రీనివాసరావుకు చెందిన 10వ తరగతి ధృవ పత్రము ఇటీవల పొదిలి నుండి బస్ లో విజయవాడ కు వెళ్తున్న సందర్భముగా మార్గ మధ్యంలో పోయినవి. 2014-2015 విద్యా సంవత్సరంలో పొదిలి సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు చదువుకున్న నాకు చెందిన బేరింగ్ రోల్ నెంబర్ :1516110377 గల ధృవ పత్రము దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
పులగొర్ల వెంకటేశ్వర్లు
తండ్రి శ్రీనివాసరావు,
హౌస్ నెం :1-1, పోతవరం,
కంభాలపాడు పోస్ట్, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా. సెల్ :9603808835

బాపట్ల పురపాలక సంఘం
" స్వల్ప వ్యవధి ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన "

ఆర్.ఓ.సి.నెం:732/2023/ఇ3. తేది:27.12.2023.

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లుకోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు. మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య : 3
అంచనా విలువ : రూ.13,09,461 /-
1) టెండరు బిడ్లు ప్రారంభపు తేది : 28-12-2023 ఉదయం 10.00 గంటలకు.
2) టెండరు బిడ్లు వేయుటకు ఆఖరు తేది : 04-01-2024. మధ్యాహ్నం 3-00 గంటలకు.
3) టెండరు బిడ్లు స్వీకరించు చివరి తేది : 04-01-2024. సాయంత్రం 4-00 గంటలకు.

కమీషనరు,
బాపట్ల పురపాలక సంఘం.

తెలుగుదేశంతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-శింగరాయకొండ

తెలుగుదేశం పార్టీ హయాంలోనే శింగరాయకొండ అభివృద్ధి చెందిందని కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం రాత్రి ఇస్లాంపేట ప్రాంతంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రజలపై భారాలు మోపడం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి కృష్ణ, కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, సన్నెబోయిన శ్రీనివాసులునాయుడు, మేకల నరేష్, షేక్ సంధాని బాషా, షేక్ యస్దాని, షేక్ గౌస్, కనిగిరి వెంకటేశ్వర్లు, సుదర్శి ప్రసాద్‌రావు, శీలం చంటి, కళ్లగుంట నరసింహ, పసుపులేటి శేషు తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ కార్యాలయం మూత

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఉద్యోగులు అందరూ సమ్మెలోకి వెళ్లిపోవడం, అక్కడ ఉండాల్సిన అధికారులు పాఠశాల తనిఖీలకు వెళ్లటంతో విద్యాశాఖ అధికారి కార్యాలయం మూతపడింది. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈ కార్యాలయంలో పనిచేస్తుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా వాళ్లంతా డిసెంబర్ 20వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లిపోవడంతో విద్యాశాఖ అధికారి కార్యాలయం మూతపడిపోయింది. ఇద్దరు విద్యాశాఖ అధికారులు ఉన్నప్పటికీ ఇద్దరూ తనిఖీలకు వెళ్లిపోవడంతో కార్యాలయం తాళాలు వేయక తప్పలేదు.

మూడు చక్రాల సైకిల్‌ను అందజేస్తున్న దృశ్యం

ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని స్నేహ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు అలహరి విశాలాక్షి జ్ఞాపకార్థకంగా గురువారం రాత్రి దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్‌ను అందజేశారు. ఇత్తడి శాంతకుమారి అనే దివ్యాంగురాలికి రూ.12,000 విలువ చేసే ఈ సైకిల్‌ను ఫౌండేషన్ చైర్మన్ శీలం రాము ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిగురుపాటి రాకేష్, చుక్క కిరణ్‌కుమార్, సుదర్శి వెంకట్రావు, కొక్కిలిగడ్డ హనుమంతరావు ఉన్నారు.

సత్యనారాయణ మృతి

ప్రజాశక్తి-దర్శి

శ్రద్ధాంజలి ఘటిస్తున్న బూచేపల్లి

దర్శి మాజీ సర్పంచ్ మునగాల కోటిరత్నం భర్త డాక్టర్ మునగా నరసింహారావు తమ్ముడు, ప్రముఖ మెడికల్ షాపు నిర్వాహకులు మునగా వెంకటసత్యనారాయణ(69) హైదరాబాద్ స్టార్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈరోజు దర్శిలో ఆయన అంత్యక్రియల్లో దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని ఆయన మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అదే విధంగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-దర్శి

138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం దర్శి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుట్లూరి కొండారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. దర్శి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నా పుల్లారెడ్డి, పోలీసు, సాయికృష్ణ, కొండగురవయ్య, రాము, ప్రభుదాసు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొట్టిన లారీ

పచ్చాకు కూలీలకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని రన్వే మీద వెంకటేశ్వర కళ్యాణ మండపం దగ్గరలో రామాయపట్నంకు గ్రానైట్ బండలు తీసుకొని పోతున్న టిప్పర్ అదుపుతప్పి ఆటోని ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న పచ్చాకు కార్మికులకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం పి గుడిపాడుకు చెందిన పచ్చాకు కొట్టు కార్మికులు పీసీ పల్లి మండలం పాలేటి గంగ వద్ద పచ్చాకు కొట్టేందుకు ఆటోలో వెళుతుండగా చీమకుర్తి నుంచి రామాయపట్నం పోర్టుకు గ్రానైట్ బండలు వేసుకొని పోతున్న టిప్పర్ ఆటోను అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న కార్మికులు చల్లా చతుర్ రోడ్డుపై పడిపోయారు. పి గుడిపాడుకు చెందిన రమేష్, విజయ, రవి, నాగరాజుతోపాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.

లారీ ఢీ కొట్టిన ఆటో ఇదే

జాతీయ రహదారి పోలీసులతో పాటు ఎస్ఐ టి శ్రీరాము ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108 వాహనంలో హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. గాయపడిన పంపకు కార్మికులందరికీ తలకి తీవ్ర గాయాలయ్యాయని తెలుపు తెలుస్తుంది.

ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి-టంగుటూరు

మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖకు నిధులు పెంచి ఆ శాఖను బలోపేతం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి వీరాంజనేయులు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరింది. బుధవారం స్థానిక అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సతీష్ అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. అంగన్వాడీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, గ్రాట్యూటీ ఇవ్వడంతో పాటు రిటైర్మెంట్ ప్రయోజనాల కింద రూ.5 లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్, అంగన్వాడీ యూనియన్ నాయకులు బి శేషమ్మ, పి క్రాంతి, జి ప్రసన్న జ్యోతి, పి యశోద, కమరున్నీసా, డి సునీత, షేక్ సందానీబీ, వై విజయ, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో విశ్వాసంతో పని చేయండి: చంద్రబాబు

ప్రజాశక్తి-పిసిపల్లి

వచ్చే ఎన్నికల్లో విశ్వాసంతో పని చేయండి. భవిష్యత్తు మనదే అని బెంగుళూరులోని టిడిపి ఫోరం కనిగిరి నియోజకవర్గ సభ్యులకు చంద్రబాబునాయుడు సూచించారు. గురువారం బెంగుళూరులో టిడిపి ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశంలో చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని టిడిపి మద్దతుదారులు సుమారు నాలుగువేల మందికిపైగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరినీ తమ తమ ప్రాంతానికి వచ్చి ఎన్నికల్లో పాల్గొనేలా చైతన్యం తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యేగా ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కోరినట్లు ఫోరం సభ్యులు తెలిపారు. చంద్రబాబు నాయుడిని కలిసినవారిలో డి శివ, ప్రవీణ్, శ్రీనివాసులు, హరికృష్ణ, మురళి, మాధవ, వెంకటరత్నం, వేణుగోపాల్, సుభాష్ శ్రీను, తిరుపాలు, మధు, శేఖర్, నర్సింహులు, వెంకటేశ్వర్లు, మనోహర్, శ్రీను, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడితో మాట్లాడుతున్న బెంగుళూరు టిడిపి ఫోరం సభ్యుడు, శివ, పీసీ పల్లి

సంక్షేమ పాలనే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సిఎస్ పురం

ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదనయాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు పంచాయతీలోని కొండబోయినపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో పేద ప్రజలను ఆదుకోవడమే తన ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో అర్హులైన వారందరికీ పింఛన్లు, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. 2024లో కూడా రాష్ట్రంలో వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని, రెండోసారి జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని ఆయన తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

కార్మిక శాఖ పథకాలను కొనసాగించాలని ర్యాలీ

ప్రజాశక్తి-కంభం

కార్మిక శాఖలోని పథకాలను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ సిఐటియూ కంభం మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కందులాపురం సెంటర్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం నుంచి లేబర్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అక్కడ కార్మిక శాఖ అధికారికి భవన నిర్మాణ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మిక శాఖకు ఉన్న డబ్బులు ఎక్కడికి పోతున్నాయో అర్థం కావడం లేదన్నారు. కార్మిక శాఖ నిధులను పక్కదారి పట్టిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని అన్నారు. చేతివృత్తుల వారు, రోజువారీ పనివారు, అనేక సంస్థల్లో కూలికి పోయేవారు, కార్మిక శాఖ కింద గుర్తింపు కార్డు తీసుకున్న యెడల వారు ప్రమాదవశాత్తూ మరణించి నట్లయితే ఆ కుటుంబానికి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు కార్మిక శాఖ నుంచి సదరు బాధితునికి బీమా వచ్చేవని అన్నారు. ఒక ఆడ కూతురు ప్రసవించి నట్లయితే ఆమెకు రూ.20 వేల వరకు నగదు వచ్చేది. మహిళా కార్మికురాలు వివాహం చేసుకున్నా, కార్మికుని కుమార్తె వివాహం చేసినా రూ.20 వేలు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా కానుక వచ్చేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో ఉన్న పథకాలు అందే విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉన్నత అధికారి స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

కారు, బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం సమీపంలోని అనుకుంట వద్ద 565 జాతీయ రహదారిపై గురువారం ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. గురిజేపల్లి గ్రామానికి చెందిన పగడాల గురుమూర్తి అనే వ్యక్తి యర్రగొండపాలెం వచ్చి తన వ్యక్తిగత పనులు చూసుకొని గురిజేపల్లి వెళ్తున్నాడు. అదే సమయంలో మార్కాపురం నుంచి టిఎస్ 20 డిజడ్ 8339 నెంబర్ గల కారు హైదరాబాద్ వెళుతోంది. అనుకుంట దగ్గరకు వచ్చేసరికి రెండు వాహనాలు ఢీకొన్నాయి. దీంతో పగడాల గురుమూర్తికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో అతనిని యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలలో చేర్పించి ప్రాథమిక చికిత్సలు చేశారు. మెరుగైన వైద్యం కోసం పల్నాడు జిల్లా నరసరావుపేట తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన సర్వే నెం.165లో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన శాసనసభ్యుల సామాజిక వర్గానికి చెందిన వైసిపి నేత ఆక్రమించారు. అధికారం మాది ఏమైనా చేస్తాం అన్నట్లుగా ఆ నాయకుడి వ్యవహారం ఉంది. భూములను ఆక్రమించడం నిత్యకృత్యంగా మారింది. గ్రామాలకు సమీపంలో ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు దానిపై కన్నేసి ఆక్రమించే పని పెట్టుకున్నారు అధికార పార్టీకి చెందిన నాయకులు. ప్రస్తుతం వ్యవసాయ భూములకు రేట్లు పెరగడంతో ఆ నాయకుడు గ్రామ మొత్తానికి పశువుల బీడుగా ఉండే భూమిని ఆక్రమించారని ఆ గ్రామానికి చెందిన రైతులు మేకల నారాయణ, చింతబోయిన మాలకొండయ్య, సూరపురెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, దోగిపర్తి మస్తాన్‌తోపాటు పలువురు రైతులు తెలిపారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల నుంచి ఆక్రమిత భూమిని వేరేవారికి కౌలుకు ఇచ్చి వాటి ద్వారా వచ్చే కౌలును పొందుతున్నారు. ఈ విషయంపై గురువారం అదే గ్రామానికి చెందిన రైతులు తహశీల్దారు వాసుకు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని వారు కోరారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని నిడమానూరు హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపిపి నలమలపు అంజమ్మ చేతులు మీదగా బైజూస్ ట్యాబ్‌లు గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర ఆటలను ప్రారంభించారు. ట్యాబ్‌లు విద్యార్థులకు నైపుణ్యతను పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. అదేవిధంగా క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలు వయస్సుతో నిమిత్తం లేకుండా 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయసు వారు కూడా ఆడవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు రవికుమార్, రమణయ్య, లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టరు కంచర్ల సుధాకర్, వైసిపి నాయకులు పులిచర్ల వరంధామరెడ్డి, నలమలపు కృష్ణారెడ్డి, హరిబాబు, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికా సాధికారత దినోత్సవం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండల స్థాయిలో గురువారం జాతీయ బాలికా సాధికారత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వ్యాసరచన పోటీలో సంతనూతలపాడు హైస్కూల్‌కు చెందిన షేక్ అర్షియా, వక్తృత్వంలో కె రిషిత, చిత్రలేఖనం పోటీలో మైనంపాడు హైస్కూల్‌కు చెందిన షేక్ బుజ్జి ప్రథమ స్థానంలో నిలిచినట్లు మండల విద్యాశాఖాధికారి డి వెంకటరెడ్డి తెలిపారు. ద్వితీయ స్థానంలో చిలకపాడు, మైనంపాడు పాఠశాలలు నిలిచాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రామారావు పి స్వప్నరాజు, జివి నరసింహారావు విజేతలకు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రసాద్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రేపల్లె

నిజాలను నిర్భయంగా రాసే ఏకైక పత్రిక ప్రజాశక్తి అని ఎంఎల్ఎ అనగానీ సత్యప్రసాద్ అన్నారు. అంగన్‌వాడీల సమ్మె శిబిరం వద్ద ప్రజాశక్తి 2024క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రజాశక్తి పత్రిక అన్ని రంగాలలో తనదైన శైలిలో వార్త కథనాలను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్ మణిలాల్, నల్లూరుపాలెం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరవల్లి శివరామకృష్ణ, జనసేన ఇన్‌ఛార్జి మత్తి భాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి లలితకుమారి

భట్టిప్రోలు : నీతి, నిజాయితీగా, సమర్థవంతమైన వార్తలు సేకరించి అందించడంలో ప్రజాశక్తి ముందుంటుందని ఎంపీపీ డివి లలిత కుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో 2024 ప్రజాశక్తి క్యాలెండర్ ఆమె గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఇన్చార్జి ఎండిఓ జలజ, ఈఓ పిఆర్డి ఊహారాణి, ఎఈ రావూరి సౌమ్య రేవతి, భట్టిప్రోలు, ఐలవరం, వెల్లటూరు పంచాయితీ కార్యదర్శులు కోట శ్రీనివాసరావు, గోలి శ్రీనివాసరావు, రామ్ కుమార్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

వేమూరు : ప్రజాశక్తి దిన పత్రిక 2024 క్యాలెండర్‌ను టిడిపి నాయకులు గురువారం ఆవిష్కరించారు. ప్రస్తుతం రాష్ట్రం పరిణామాలను నిశితంగా పరిశీలించి ప్రజలకు తెలియజేసే పత్రిక ప్రజాశక్తి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తనుగుంట్ల సాయిబాబా పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కంభం సుధీర్, జయశీలరావు, సుందరరావు, సాంసన్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నరేంద్రవర్మ

టిడిపితోనే మహిళల అభివృద్ధి

ప్రజాశక్తి - బాపట్ల

టీడీపీ ప్రభుత్వంతోనే మహిళలకు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని పట్టణంలోని వెంగళవిహార్, మండలం స్టువర్టుపురంలో గురువారం నిర్వహించారు. టిడిపి అధికారానికి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.

పోస్ట్‌కార్డులతో అంగన్‌వాడీల నిరసన

అద్దంకిలో అంగన్‌వాడీల నిరసన

భట్టిప్రోలులో అంగన్‌వాడీల ర్యాలీ

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీల సమ్మెకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి కృష్ణయ్య మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే కనీస వేతనంపై నిర్ణయం తీసుకోకపోవడం నియంత పోకడని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మజుందార్, శరత్ సంఘీభావం తెలిపారు. సమ్మెలో బాపట్ల ప్రాజెక్ట్ అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు శైలశ్రీ,, హేమలత, గీత, కుమారి పాల్గొన్నారు.

కారంచేడు : అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేయాలని సిఎం జగన్ మోహన్ రెడ్డికి ఉత్తరాల ఉద్యమం గురువారం ప్రారంభించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడి సమ్మెలో భాగంగా సిఎంకు ఉత్తరాలు పంపుతున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొండయ్య, అంగన్‌వాడి ప్రాజెక్టు కార్యదర్శి జి అనిత, శ్రీలక్ష్మి, క్రీస్తు రాజ్యం, రాధా, మేరీ, మరియమ్మ పాల్గొన్నారు.

పంగులూరు : 17రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు గురువారం పోస్ట్ కార్డులు ఉద్యమం చేపట్టారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సమ్మెపరిష్కారం చేయాలని ఉత్తరాలు రాశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేశారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో తమ వేతనాలు చాలక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. తమ సమస్యలు తెలిపేందుకే ఉత్తరాలు రాస్తున్నట్లు తెలిపారు. తమ బాధలు, కష్టాలు పరిశీలించాలని ఉత్తరంలో కోరారు.

రేపల్లె : అంగన్‌వాడి కార్యకర్తల సమ్మె శిబిరం వద్దకు ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ వచ్చి మద్దతు తెలిపారు. నిర్లక్ష్య ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా శిభిరం వద్దకు ఆయనతోపాటు మాజీ ఎంఎల్ఎ ఎం వెంకటసుబ్బయ్య, జనసేన నాయకులు మత్తి భాస్కరరావు వచ్చి మద్దతు ప్రకటించారు. తాము అధికారానికి వస్తే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. సమ్మె విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. ఎవరు భయపడాల్సిన పనిలేదని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సమ్మెను ఉధృతం చేస్తున్నామని అన్నారు. ఎంఎల్ఎల ఇళ్లవద్ద కలిసిన సందర్భంలో సమస్యను సిఎం దృష్టికి తీసుకెళతామని చెప్పారని అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అంగన్‌వాడీలను పురుష పదజాలంతో మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యమాన్ని నడుపుతున్న సిఐటియు నాయకులుపై దాడికి పాల్పడే ప్రయత్నం చేశాడని అన్నారు. బొల్లా బ్రహ్మానాయుడు వైఖరిని ఖండించారు. రానున్న ఎన్నికల్లో బ్రహ్మానాయుడును కనిపించకుండా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరవల్లి శివరామకృష్ణ, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి, పల్లపట్ల ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వై మేరీమణి, డీ జోతి, నిర్మలజ్యోతి, శ్యైలజా, మల్లేశ్వరి, ఉష, కె రమేష్, కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.

చీరాల : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం సానుకూలంగా స్పందించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జరుగుతున్న సమ్మెకు గురువారం మద్దతుగా ఆమె మాట్లాడారు. సిఎంకు పోస్ట్ కార్డుల ద్వారా సమస్యలను వివరించేందుకు ఉత్తరాలు రాశారు. పెరుగుతున్న ధరలతో బ్రతకలేకపోతున్నామని అన్నారు.

ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

జీతాలు పెంచండి అంటూ చేస్తున్న విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూల ధోరణితో తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. సమ్మెను ఉధృతం చేయటం మినహా మరో మార్గం లేదని న్నారు. ప్రభుత్వం ఒక వైపు బుజ్జగిస్తూ మరొకవైపు బెదిరిస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కదిలించాల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పి రేఖ, సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, పి ప్రమీల, జి సుజీవన, సులోచన, ఎ బ్లూలా, జ్యోతి, శిరీష పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం అంగన్‌వాడీలు పెద్ద ఎత్తున ధర్నా గురువారం చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎంకు ఉత్తరాలు రాశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి ఆగస్టిన్, టి కృష్ణమోహన్, అంగన్‌వాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న పట్టించుకోని జగన్ ప్రభుత్వానికి గురువారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. జగనన్నా మా మొర ఆలకించు అంటూ పోస్ట్ కార్డులను సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరుతో పెద్ద సంఖ్యలో పోస్ట్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మార్టూరు సెక్టార్ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, జెట్టి నిర్మల కుమారి, శాంతి, రాజేశ్వరి పాల్గొన్నారు.

చుండూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మెకు సిఐటియు, జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

సంతమాగులూరు : ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం సమ్మె చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పోస్ట్ కార్డురాశారు. బస్టాండ్ సెంటర్లోని పోస్ట్ ఆఫీసువరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకురాలు మస్తాన్ బి మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వదలి తమ న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని కోరారు. మొండిగా వ్యవహరిస్తే ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీదేవి, ఎస్తేరా రాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

యద్దనపూడి : అంగన్‌వాడీ కార్యకర్తలు 17వ రోజు సమ్మె కొనసాగించారు. తమ సమస్యలు పరిష్కరించాలని సిఎం వైఎస్ జగన్‌కు ఉత్తరాలు రాసి పోస్టు చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించేవరకు ఉధ్యమాన్ని కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో జ్యోత్స, రేవతి, అనురాధ, అరుణ, విజయ పాల్గొన్నారు.

అద్దంకి : అంగన్‌వాడీ కార్యకర్తను ప్రభుత్వం మోసం చేస్తుందని, సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగించాలని సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు పోస్ట్ కార్డు ఉద్యమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిరోజు వినూత పద్ధతుల్లో ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నప్పటికీ అధికారులతో పాటు ప్రభుత్వం కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణమైన విషయమని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి తిరుపతిరెడ్డి, అంగన్‌వాడీ నాయకురాలు జి శారద, అనిత, ధనలక్ష్మి, సుబ్బాయమ్మ, పూర్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు మద్దతుగా రేపల్లె ఎమ్మెల్యే సత్యప్రసాద్

యద్దనపూడిలో మాట్లాడుతున్న హనుమంతరావు

హామీల అమలు కోసమే సమ్మెబాట

శ్రామిక మహిళా కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ కార్మికులకు ఆదాయంతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామని ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలని శ్రామిక మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి కోరారు. జగనన్న నవరత్నాలు పేరుతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. అరకొర వేతనాలు ఇస్తూ ప్రభుత్వ పథకాలకు దూరం చేశారని అన్నారు. ఎంతో మంది వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలు పెన్షన్, అమ్మ వడి, భరోసా, చేయూత లాంటి సంక్షేమ పథకాలకు దూరం చేసిన పరిస్థితి ఉందని అన్నారు. ఇచ్చిన హామీల అమలు కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 3వ రోజుకు చేరింది. కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. సమ్మెకు మద్దతుగా ఆమె మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు లేవనెత్తిన డిమాండ్లు కొత్తవి కాదని అన్నారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి సంకల్ప యాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలని గుర్తు చేశారు. వాటి అమలు కోసమే సమ్మెబాట పట్టారని తెలిపారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని అన్నారు. పారిశుద్య కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ పరికరాలు ఇవ్వడంలో విఫలం అయ్యారని అన్నారు. పుష్కట్లు రిపేరు కూడా కార్మికుల తమ సొంత డబ్బులతో చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్ బాబురావు, ఐవి ప్రసాదు, మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ పట్టణ కమిటీ నాయకులు వై సింగయ్య, ఎన్ రాజు, ఎం శంకర్, మరియమ్మ, కోటేశ్వరమ్మ, బడుగు కుమారి, విజయమ్మ, ఆంజనేయులు, సుబ్బారావు, సుబ్బమ్మ పాల్గొన్నారు. సమ్మె శిబిరానికి కాంగ్రెస్ నాయకులు ఎ పుష్పరాజు, మణిబాబు మద్దతు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు మద్దతుగా దీక్షల్లో పాల్గొన్న ధనలక్ష్మి

అంగన్‌వాడీల పోస్టు కార్డు ఉద్యమం

17వ రోజుకు చేరిన సమ్మె

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 17వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు సిఎం జగన్మోహన్ రెడ్డికి పోస్టు కార్డులు పంపి నిరసన తెలియజేశారు. కలెక్టరేట్ వద్ద జరుగుతున్న సమ్మెకు యూనియన్ జిల్లా నాయకురాలు కెవి సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్ కనీసం వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. కనీసం వేతనాలు పెంచాలని అడుగుతుంటే మహిళలని కూడా చూడకుండా వారిని చులకన భావంతో, నోటికి ఏది వస్తే అది మాట్లాడే పద్ధతిలో వ్యవహరిస్తున్నారన్నారు. అంగన్‌వాడీల పోరాటం ఊరకనే పోదని అన్నారు. వారి సమస్యలు పరిష్కారమయ్యేంత వరకూ సిఐటియు, కౌలు రైతు సంఘం సంఘీభావం ఉంటుందని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీలు కలెక్టరేట్ నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఎం కార్యాలయానికి ఉత్తరాలు రాసి హెడ్ పోస్టాఫీస్‌లోని పోస్టు బాక్సులో వేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, యూనియన్ జిల్లా నాయకులు పి కల్పన, ఎమీమా, ప్రశాంతి, శ్రీదేవి, సంధ్యారాణి, సిహెచ్ జ్యోతి, పద్మ, నిర్మల, శేషమ్మ, మౌలాలి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వెలిగండ్ల: అంగన్‌వాడీల సమ్మె 17వ రోజుకు చేరింది. తమ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వెలిగండ్ల అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు సోము వెంకట శ్రీలక్ష్మి అన్నారు. గురువారం వెలిగండ్ల ప్రాజెక్టు కార్యాలయంలో మోకాళ్ల మీద నిల్చొని అన్నమో రామచంద్రా.. మాకు న్యాయం చేయండి అని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సమస్యలను పరిష్కరించాలని పోస్టు కార్డులు రాసి పోస్ట్ బాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మమ్మ, సరస్వతి, ఈశ్వరమ్మ, ప్రమీల, రెడ్డెం తిరుపతమ్మ, సలోమి, దేవమ్మ, కుమారి, మల్లేశ్వరి, హుస్సేనమ్మ, సామ్రాజ్యం, మిగతా వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: అంగన్‌వాడీల నిరవధిక సమ్మె దీక్షలు గురువారం 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు చిలక జోస్యం చెప్పించుకుంటూ నిరసన తెలిపారు. తమను నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకురాళ్లు మల్లేశ్వరి, పి సుభాషిణి, ఎ నాగమల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సిహెచ్ సునీత, అరుణ, కే జయమ్మ, ఏ నాగరాజుకుమారి, సుబ్బులు తదితరులు పాల్గొన్నారు.

కంభం: స్థానిక కందులాపురం సెంటర్లో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సుమారు 320 మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కార్యాలయానికి ఉత్తరం ద్వారా వారి సమస్యను రాసి పంపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఉత్తరాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా, సిఐటియు నాయకులు వెంకట్, కంభం, అర్ధవీడు,

వెలిగండ్ల, ఒంగోలుల్లో అంగన్‌వాడీల నిరసన

బేస్తవారిపేట మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మద్దిపాడు: న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు గురువారం పోస్ట్ కార్డులు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తమ సమస్యలు తెలియజేస్తూ ఉత్తరాలు రాశారు. మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సీఎం జగన్ మోహన్‌రెడ్డి అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న విధానాలపై వారు విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని కోరారు. సమ్మెలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, అంగన్వాడీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కొండపి: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కొండపిలోని తహాశీల్దారు కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి అంగన్వాడీ సమ్మె కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నిత్యావసర సరుకులు ఆకాశాన్ని అంటిఉండగా ప్రభుత్వం అందించే నామమాత్రపు జీతం అయిన రూ.11,500లకు ఏమాత్రం తమ కుటుంబాలు జీవనం సాగిస్తాయో పాలకులు తెలియదా అని అన్నారు. అనంతరం కొండపి నియోజకవర్గ స్థాయి యూనియన్ నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి వందనం తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి: అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాయకులపై అనుచితంగా వ్యవహరించడం అప్రజాస్వామి కమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. న్యాయ సమ్మతమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు చేపట్టిన ఉద్యమంలో భాగంగా కనిగిరిలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ క్యాంప్ ఆఫీస్ వద్దకు అర్జీ ఇవ్వడానికి కనిగిరి నియోజకవర్గ పరిధిలోని కనిగిరి వెలిగండ్ల ప్రాజెక్టుల నుంచి అంగన్వాడీ టీచర్లు ఆయాలు వెళ్లగా పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు పట్ల ఎమ్మెల్యే, పట్టణ అధ్యక్షురాలు ఎస్‌కే బషీరాతో ఎస్ఐ అమర్యాదగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ చర్యలను సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ నిరసిస్తున్నదన్నారు. చాలా చోట్ల ఎమ్మెల్యేలు అంగన్వాడీల శిబిరం వద్దకు వచ్చి వారి సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేస్తామని చెప్పారన్నారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు అందుబాటులో లేకపోతే పోలీసులు జోక్యం చేసుకుని ఎమ్మెల్యేలతో అంగన్వాడీ కార్యకర్తను మాట్లాడించి సానుకూలంగా వ్యవహరించారన్నారు. కానీ కనిగిరిలో మహిళల పట్ల ఎస్ఐ అనుచితంగా ప్రవర్తించడం అప్రజాస్వామికమని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఎస్ఐ దుందుడుకుతనాన్ని అరికట్టాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరిగితే జిల్లా వ్యాపిత నిరసన చేపడతామని ఆయన హెచ్చరించారు.

టంగుటూరు: మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖకు నిధులు పెంచి ఆ శాఖను బలోపేతం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి వీరాంజనేయులు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరింది. గురువారం స్థానిక అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సతీష్ ప్రసంగించారు. అంగన్వాడీలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, గ్రాట్యూటి ఇవ్వడంతో పాటు రిటైర్మెంట్ ప్రయోజనాల కింద రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి రాము, వేశపోగు మోజెస్, అంగన్వాడీ యూనియన్ నాయకులు బి శేషమ్మ, పి క్రాంతి, జి ప్రసన్న జ్యోతి, పి యశోద, కమరున్నీసా, డి సునీత, షేక్ సందానీబీ, వై విజయ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతో ప్రభుత్వం చర్చలు జరపాలి

ఎంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాష్ట్రవ్యాప్తంగా గత 17 రోజులుగా అంగన్వాడీల సమ్మె జరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీలతో చర్చలు జరిపి వారి న్యాయమైన, అమోదయోగ్యమైన కోర్కెలను పరిష్కరించాలని ఎంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తల, సహాయకుల సమ్మెకు మద్దతుగా మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వారితో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, జిల్లా సహాయ కార్యదర్శి పి మహబూబ్ ఖాన్, పట్టణ అద్యక్షుడు షేక్ అమీర్, షేక్ ఉమర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై బెదిరింపు ధోరణి సరికాదు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 17వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గిద్దలూరు ఏరియా కమిటీ కన్వీనర్ వి రామకృష్ణ పాల్గొని మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను పరిష్కరించకుండా బెదిరింపు ధోరణితో వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. సమస్యలపై పోస్ట్ కార్డులు రాసి పోస్టు బాక్సులో వేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి స్వర్ణ, ఏ మున్నా, వరలక్ష్మి, రవణమ్మ పాల్గొన్నారు.

దర్శి: సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు గత 17 రోజులుగా శాంతియుతంగా పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం పరిష్కరించకపోవడం అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద 17వ రోజు అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగించారు. కంకణాల మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే వినుకొండ ఎమ్మెల్యే బూతులు తిట్టడం అన్యాయం అన్నారు. ఎల్ఐసీ ఏఓఐ నాయకులు రామకోటిరెడ్డి ప్రసంగించారు.

పిసిపల్లి: సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, ఆయాలు, తమ సమస్యలు పరిష్కరించాలని సిఎం జగన్మోహన్‌రెడ్డికి పోస్టు కార్డు ద్వారా గురువారం ఉత్తరాలు రాశారు.

వైసిపిలో ఓటమి భయం: ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణలను ఒకే వేదికపై చూసిన తర్వాత వైసీపీలో ఓటమి భయం మొదలైందని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ముగింపు కాదని, ఇది నవశకం ప్రారంభాన్ని సూచిస్తుందని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలుకొట్టే వరకు సాగే యుద్ధం అని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు చెప్పినట్లుగా టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం అన్నారు. ఈ పొత్తు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసుకుందని వివరించారు. టీడీపీ, జనసేన కలిసిన రోజే వైసీపీకి ఓటమి ఖాయమైందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ప్రజలు కనీసం 160 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో టీడీపీ-జనసేన అభ్యర్థులను ఎన్నుకోవాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కోరిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు విజనరీ, జగన్‌రెడ్డి ప్రిజనరీ అని చెప్పారు. 2024లో ఆంధ్రప్రదేశ్‌లో మార్పు అత్యవసరం అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కాంగ్రెస్ పార్టీ ఆవర్భావ దినోత్సవం గురువారం యర్రగొండపాలెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని చెప్పారు. ఆనాటి నుంచి దేశ సమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, నాయకులు అచ్యుతరావు, దాసు, బాషా, రెహమాన్, మంత్రూనాయక్, పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వాలంటీర్ల వినతి

ప్రజాశక్తి-పిసిపల్లి

చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న తమకు గౌరవ వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పిసి పల్లి మండలంలోని వాలంటీర్లు ఎంపిడిఓ కె శ్రీనివాసరెడ్డి, తహాశీల్దారు కె ప్రవీణ్‌కుమార్‌లకు వినపత్రాలు అందజేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత తమను వాలంటీర్లుగా నియమించి గౌరవ వేతనం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. అయితే కుటుంబ ఖర్చులకు సరిపడా కనీస వేతనం ఇవ్వాలని కోరారు. అర్హులైన వారికి సచివాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను కేటాయించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని నేరేడుపల్లిలో బుధవారం రాత్రి 50 కుటుంబాల పేదక్రిస్టియన్‌లకు సాంప్రదాయ అరిశలను సర్పంచి పల్లా మల్లికార్జున పంపిణీ చేశారు. ఆ కాలనీకి చెందిన 15 మంది విద్యార్థులకు విజయవాడకు చెందిన సీనియర్ రైల్వే గార్డ్ వి చంద్రయ్య ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే గార్డ్‌లు, డ్రైవర్ల సహకారంతో నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. నెల్లూరు సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎస్ రాజారాం, అంబేద్కర్‌వాది సియాద్రి బ్రహ్మయ్య పాల్గొన్నారు. చంద్రయ్య ఆధ్వర్యంలో గత కొన్నేళ్ళుగా పేదలకు పండుగ సందర్భంగా మరియు పాఠశాల విద్యార్థులకు దుస్తులు, స్వీట్లు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. పేదలు చంద్రయ్య సేవలను కొనియాడారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కాటమాల తదితరులు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కంభం: ప్రజాశక్తి క్యాలెండర్, డైరీని షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవ రావు ఆవిష్కరిం చారు. అభ్యుదయ భావాలు కలిగిన ఈ పత్రిక పేద ప్రజలకు అండగా నిలుస్తోందని అన్నారు. 2024వ సంవత్సరంలో ప్రజాశక్తి మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ అన్వర్ బాషా, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తాటిశెట్టి వెంకటప్రసాద్, స్థానిక ప్రజాశక్తి విలేఖరి శ్రీను పాల్గొన్నారు.

చెంచులు యాప్‌లో నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఐటిడిఏ శ్రీశైలం పరిధిలోని ప్రకాశం, నంద్యాల, పల్నాడు చెంచు గిరిజన గూడేలలో నివసించే చెంచులకు సొంతింటి కల నెరవేరేలా ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కింద పక్కా గృహాలు మంజూరు చేయనున్నట్లు ఐటిడిఏ పీవో డాక్టర్ బి రవీంద్రారెడ్డి గురువారం తెలిపారు. అయితే వారందరికీ జనవరి 5వ తేదీలోపు మొబైల్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. పక్కా గృహాలు లేని చెంచు గిరిజనులందరూ ఇంటి వద్దనే ఉండి పక్కా గృహ నమోదుకు అవసరమైన ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

ప్రజాశక్తి - చీరాల

కాంగ్రెస్‌తోనే దేశ అభివృద్ధి సాధ్య మవు తుంది కాంగ్రెస్ ఇంచార్జ్ దేవర పల్లి రంగారావు అన్నారు. స్థానిక విటల్ నగర్ లోని చైతన్య మనో వికాస కేంద్రంలో విద్యా ర్థులకు కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వీట్ల పంపిణీ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టాక మత విద్వేషాలు పెరిగాయని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు కార్పొరేటర్లకు కట్టబెడుతుందని అన్నారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఆయన వెంట పాస్టర్ రమేష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సీట్లు పంచుతున్న దేవరపల్లి రంగారావు

జెసి శ్రీధర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్‌ఎలు

పే స్కేల్ అమలు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామ రెవెన్యూ సహాయకులకు తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో గ్రామ సేవకుల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. గ్రామ సేవకులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో వీఆర్‌ఏలకు అమలవుతున్న జీతభత్యాల పద్ధతిని మన రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. నామిని వీఆర్‌ఏలను రెగ్యులర్ చేయాలన్నారు. డిఏ హామీని నిలబెట్టుకోవాలన్నారు. పాత బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, వీఆర్‌ఏల సంఘం జిల్లా నాయకులు రత్నరాజు, కరీముల్లా, మహబూబ్ బి పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎన్‌సిసి విద్యార్థులు, రోటరీ ప్రతినిధులు

పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో పిజిఎన్‌ఎఫ్, ఎఫర్ట్ సహకారంతో 60మొక్కలు నాటారు. రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ పర్యావరణానికి చెట్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. మనకు కావలసిన ఆహారాన్ని అందిస్తూ ఆక్సిజన్ కూడా ఇస్తామని అన్నారు. ఓజోన్ పొర రక్షణ, వర్షాలతోపాటు చల్లని వాతావరణాన్నీ ఇస్తాయని అన్నారు. మందులు, వనమూలికలను ఇస్తాయని చెప్పారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లు పెంచి పర్యావరణం కాపాడాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, గరిమిడి శ్రీనివాసరావు, మాదాల సాంబశివరావు, మల్లినేడి గోవిందరావు, ధూళిపాళ్ల వీరాంజనేయులు, మద్దుమాల కోటేశ్వరరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి నిధుల అక్రమాలపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో గత మూడేళ్లుగా ఉపాధి హామీ పథకం కింద జరిగిన రూ.60లక్షల నిధుల కుంభకోణంపై తిరిగి విచారణ చేపట్టాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా డిమాండ్ చేశారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఉపాధి హామీ పథకంలో వైసిపి నాయకులు పనులు జరగకుండానే జరిగినట్లు చూపించి రూ.60లక్షల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గత నెలలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని అన్నారు. సంబంధిత డ్రామా పీడీకి విచారణ చేపట్టాలని ఆదేశించాలని అన్నారు. కానీ పిడి విచారణ చేపట్టకుండా తప్పుకొని ఎపీడితో విచారణ చేపట్టారని అన్నారు. విచారణ అధికారిగా వచ్చిన సువార్తమ్మ వైసిపి నాయకులకు కనుసన్నల్లో పనిచేసి వారికి అనుకూలమైన వ్యక్తులతో విచారణ చేపించి ఎలాంటి అవినీతి జరగలేదని చూపించి పత్రికల్లో వివరించి వెళ్లారని అన్నారు. విచారణలో వెల్లడైన అంశాలను ఉన్నతాధికారులకు నివేదించకుండా తానే పత్రికల్లో ప్రటించడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. 13పనులకు 5008మంది కూలీలు పని చేయగా కేవలం 50మందిని మాత్రమే విచారణ చేసి ఎక్కడ అవినీతి జరగలేదని చెప్పటం ఏమిటని ప్రశ్నించారు. రెండు డ్రైనేజీ కాలువలు, ఒక ఇరిగేషన్ కాలువలో చేపట్టిన పనులకు సంబంధించిన ఇంజనీర్లను కూడా విచారణ చేయాల్సి ఉండగా ఎందుకు పిలిపించలేదని ప్రశ్నించారు. అయితే సంబంధిత శాఖల అధికారులు తమ కాలువల్లో ఎలాంటి ఉపాధి హామీ పథకం పనులు జరగలేదని చెబుతున్నప్పటికీ వారిని విచారించకుండా వైసిపి నేతలకు వత్తాసు పలుకుతూ విచారణ ముగించటంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఆమెపై కూడా విచారణ చేయాలని కలెక్టర్‌కు మరోసారి నివేదించనున్నట్లు తెలిపారు. లోపభూయిష్టంగా చేసిన విశారణలో ఎపీడిని కూడా అనుమానించాల్సి వస్తుందని అన్నారు. అవినీతిని తేల్చేవరకు వదిలేదని లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు, కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయసిలరావు, జంగల్ సామ్సన్, లెనిన్, ఆదిన బసవ పున్నయ్య, కంభం సుధీర్, పాల్గొననారు.

సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి టి సాయిబాబు

భూమి టైటిలింగ్ చట్టం రద్దు చేయాలి

న్యాయవాదులకు ఎమ్మెల్యే అనగాని సత్త్యప్రసాద్ సంఘీభావం

ప్రజాశక్తి - రేపల్లె

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేసన గోపాలరావు మాట్లాడుతూ ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలని అన్నారు. ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలకు ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్, మాజీ ఎంఎల్‌ఎ ఎం వెంకటసుబ్బయ్య, జనసేన ఇన్‌ఛార్జి మత్తి భాస్కరరావు మద్దతు తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తుందని అన్నారు. ప్రజల ఆస్తులపై హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం రాగానే ఇటువంటి చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. దీక్షలకు అనగాని శ్రీనివాసమూర్తి, పి నాగాంజనేయులు, వివిఎస్‌ఆర్ ప్రసాద్, జమీర్ భాష, ప్రసాదు పాల్గొన్నారు.

లాయర్ల దీక్షలకు మద్దతుగా ఎంఎల్‌ఎ సత్యప్రసాద్

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

ప్రకాశం జిల్లాలో గత ఏడేళ్లుగా ఎన్నో ఉన్నత పాఠశాల్లో గ్రంథాలయ పుస్తకాలను అందిస్తున్న ప్రకాశం జిల్లా గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐ ఫామ్ సంస్థ మండలంలోని ధర్మవరం ఉన్నత పాఠశాలకి రూ.40వేలు విలువ చేసే 500 పుస్తకాలను గురువారం అంద చేశారు. సభకు హెచ్‌ఎం వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో డాక్టర్ కొర్రపాటి సుధాకరరావు, సాహిత్య వేత్తలు గాడేపల్లి దివాకరదత్తు, అనిల్ కుమార్ సూరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదువుకోవాలని అన్నారు. అందుకు వివిధ పుస్తకాలు చదవాలని అన్నారు. పుస్తకం చదివే అలవాటు మనిషిని ఉన్నత స్థానాల్లో నిలబెడుతుందని అన్నారు. కార్యక్రమంలో చందలూరి నారాయణరావు, వి సుబ్బారావు, వి కపర్ధి, భాష పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు

కార్యకర్త ఏసుదాసుకు నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

ఏసుదాసుకు నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక అద్దేపల్లి దళితవాడలో టిడిపి సీనియర్ నాయకులు తోకల ఏసుదాసు సంస్కరణ సభ గురువారం నిర్వహించారు. సభలో మాజీ మంత్రి నక్క ఆనందబాబు మాట్లాడుతూ ఏసుదాసు కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని అననారు. ఏసుదాసు సేవలను గుర్తు చేసుకున్నారు. ఏసుదాసు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎడ్ల జయసిలరావు, కంభం సుధీర్ పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న కోడి కత్తులు

కోడి కత్తుల కలకలం

ప్రజాశక్తి - వేటపాలెం

గ్రామంలో కోడి కత్తుల కలకలం రేగింది. 133 కత్తులను పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని అక్కయ్యపాలెం పంచాయతీ లక్ష్మీపురంలో మందలపు పిచ్చయ్య కోడి పందెం రాయుళ్లకు కత్తులను విక్రయిస్తూ ఉంటాడు. ఎస్‌ఐ జి సురేష్ తనిఖీలు చేశారు. తనిఖీలలో అతని ఇంటిలో 133కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలోని శ్రీ కనక నాగవరపు అమ్మ గుడి పరిసరాలలో కోడిపందెం రాయిళ్లను ఎస్సై మూడురోజుల క్రితం అరెస్టు చేశారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు దాడులు చేశారు.

విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ

పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని కొప్పెరపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు బూచేపల్లి సుబ్బారెడ్డి, వెంకాయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మీడియం విద్యార్థులకు అల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. పేద విద్యార్థులకు పేదలకు బూచేపల్లి ట్రస్ట్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పురంశెట్టి శ్రీనివాసరావు, జంపు హరిబాబు, సర్పంచ్ అనమనమూరు, స్కూల్ చైర్మన్ దమ్ము అంజయ్య, జ్యోతి రోశయ్య, పూర్వవిద్యార్థి షేక్ జాన్ బాషా పాల్గొన్నారు.

బిడ్డ మృతి చెందాడని తల్లి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనారోగ్యంతో బిడ్డ మృతి చెందడంతో మనస్తాపం చెందిన ఆ తల్లి బిడ్డ లేని ఈ లోకంలో తాను ఉండలేనంటూ థైరాయిడ్ బిళ్ళలు అధిక మోతాదులో సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేసిన ఘటన మండల పరిధిలోని రాజుపాలెంలో చోటుచేసుకుంది. స్థానిక ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం స్థానిక శాంతి నగర్ కాలానికి చెందిన ఆర్ బాలరాజు, నాగలక్ష్మి దంపతుల 8ఏళ్ల కుమారుడు గత కొద్దికాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వారం రోజుల క్రిందట పరిస్థితి విషమించి మృతి చెందాడు. కుమారుడి మరణాన్ని తట్టుకోలేని తల్లి నాగలక్ష్మి గురువారం థైరాయిడ్ వ్యాధికి వాడే బిళ్లలను అధిక మోతాదులో తీసుకొని అపస్మారక స్థితికి చేరుకుంది. గమనించిన బంధువులు వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానిక వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వ జన సమగ్ర వైద్యశాలకు తరలించారు.

నేడు పంచాయతీ కార్మికుల దర్నా

ప్రజాశక్తి - పర్చూరు

ఎపి పంచాయతీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయం వద్ద 29న ధర్నా చేయనున్నట్లు యూనియన్ పిలుపు ఇచ్చిందని సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు తెలిపారు. పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు హాజరు కావాలని కోరారు.

సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - బాపట్ల

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. స్థానిక కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో సమగ్ర శిక్ష నాయకులు పాల్గొన్నారు.

తూనికలు కొలతలపై వివరిస్తున్న ఇన్స్‌పెక్టర్ రామదాసు

తూనికలు కొలతలపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

విద్యార్థులు తూనికలు కొలతలపై అవగాహన పెంచుకోవాలని తూనికలు కొలతలు ఇన్స్‌పెక్టర్ రామదాసు అన్నారు. స్థానిక దరువాది కొత్తపాలెం మునిసిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాల్లో విద్యార్థులకు తూనికలు కొలతల పరికరాల రకాలు, వాటి అవసరం, ఎలా వినియోగిస్తారనే అంశాలు వివరించారు. గ్రాము, కిలో గ్రాము, లీటరు, మీటరు అనే వ్యత్యాసాలు, ఏవేవి దేనికి ఉపయోగిస్తారో పిల్లలకు చెప్పారు. పాత రోజుల్లో వాడే కొలత పద్ధతులు, వాటి నమూనాలను ప్రదర్శించారు. ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరికరాలు వినియోగం జరుగుతుందని తెలిపారు.

జన్మదిన కేక్ కట్ చేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

ఆమంచి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పర్చూరు

నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ జన్మదిన వేడుకలను అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆమంచి కృష్ణమోహన్ కార్యకర్తల మధ్యలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు నాయకులు అమంచికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరికీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో కటారి అప్పారావు, బండారు ప్రభాకర్, నాగేశ్వరరెడ్డి, అడపా సుధాకర్‌రెడ్డి, ముప్పాళ్ళ రాఘవయ్య, దగ్గుబాటి రామకృష్ణ, జువ్వా శివారాంప్రసాద్, ఉప్పలపాటి అనిల్, మైలా నాగేశ్వరరావు, నూతలపాటి బలరాం, సన్నీ, భాగ్యరావు, తిరుమలేశ్వరరావు, తులసి నాగమణి, జంగా అనీల్, ఆకుల హేమంత్, కంచెనపల్లి రమేష్, చిన్నయ్య, జూపూడి రోశయ్య పాల్గొన్నారు.

యద్దనపూడి : వైసిపి నియోజకవర్గ ఇంచార్జి ఆమంచి కృష్ణ మోహన్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని సూరవరపుపల్లి గ్రామ ఉపసర్పంచి వీరాంజనేయులు, ఇతర నాయకులు ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న అళహరి హరిప్రసాద్

రోటరీ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్ అళహరి హరిప్రసాద్ మనుమడు యర్రం శెట్టి దివిత్ 10వ పుట్టినరోజు సందర్భంగా సింగరకొండ క్షేత్రంలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. వృద్ధాశ్రమం అధ్యక్షులు రావూరి రంగయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ మలాది శ్రీనివాసరావు, సెక్రటరీ చప్పిడి వీరయ్య, అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్, అళహరి హరిప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, షేక్ మహమ్మద్ రఫీ, తమ్మన శ్రీనివాసరావు, గుళ్లపల్లి సుబ్రహ్మణ్యం, నర్రా గోపాలరావు ఆశ్రమంలోని వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నిజాంపట్నం

టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయం ఆయన గురువారం ప్రారంభించారు. టిడిపి జండా ఆవిష్కరించారు. అముదాలపల్లిలో టీడీపీ నాయకులు మరక ముసలయ్య ఆధ్వర్యంలో సుమరు 50, నిజాంపట్నంలో టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 100మంది ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నారని అన్నారు. జగన్‌కు మరో అవకాశం ఇస్తే నియంతృత్వం, అరాచక పాలనకు అవకాశం ఇచ్చినట్లేనని అన్నారు. రాజధాని లేకుండా ఐదేళ్లు పరిపాలించడం సిగ్గుచేటని అన్నారు. సంక్షేమం పేరిట ప్రజలపై ధరలు, పన్నుల భారాలను మోపారని చెప్పారు. అభివృద్ధి జాడే లేకుండా పోయిందని అన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పాలన సాగిందని చెప్పారు. అరాచక పాలనకు

టిడిపి కార్యాలయం ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ సత్యప్రసాద్

వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని కోరారు. ఇదే ఉత్సహంతో మరో వంద రోజులు కష్టపడి పనిచేస్తే టిడిపి విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి మత్తి భాస్కరరావు, టిడిపి నాయకులు నర్రా సుబ్బయ్య, బొమ్మిడి రామకృష్ణ, పంతాని మురళీధరరావు, తాత ఏడుకొండలు, ఓగిపోయిన వెంకట యాదవ్, కేసన రామకృష్ణ పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించారు : ఆమంచి

ప్రజాశక్తి - పర్చూరు

నియోజకవర్గంలో 10468బోగస్ ఓట్లను ఎన్నికల అధికారులు తొలగించినట్లు వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోగస్ ఓట్లను చేర్చే ప్రక్రియ గత దశాబ్ద కాలం నుండి కొనసాగుతుందని ఆరోపించారు. 2014, 2019ఎన్నికల సమయంలో 40వేల దొంగ ఓట్లను చేర్పినట్లు ఆరోపించారు. వాటిని తొలగించమని ఫారం7 ద్వారా ఫిర్యాదు చేస్తే దారుణంగా నీచమైన వ్రాతలు రాశారని అన్నారు. ఇప్పుడు ఏమంటారని ప్రశ్నించారు. తొలగించబడిన ఓట్లలో ఒక్క కారంచేడు గ్రామంలోనే 960, మార్టూరు మండలంలో 3123ఓట్లు ఉన్నట్లు వివరించారు. మరో 4వేల బోగస్ ఓట్లను కూడ తొలగించమని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బోగస్ ఓట్లను తొలగించే ప్రక్రియ రెండు సంవత్సరాల క్రితం మొదలైతే 25వేల బోగస్ ఓట్లు తొలగించే వారని

విలేకర్ల సమావేశంలో వైసిపి ఇన్‌చార్జి ఆమంచి

చెప్పారు. బోగస్ ఓట్లను తొలగించే విషయంలో కృషి చేసిన నాయకులు, బిఎల్‌ఏలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కథారి అప్పారావు, బండారు ప్రభాకర్, నాగేశ్వరరెడ్డి, అడపా సుధాకర్ రెడ్డి, ముప్పాళ్ళ రాఘవయ్య, దగ్గుబాటి రామకృష్ణ, జువ్వా శివారాం ప్రసాద్, మైలా నాగేశ్వరరావు, నూతలపాటి బలరాం, తులసి నాగమణి, జంగా అనీల్, ఆకుల హేమంత్, కంచెనపల్లి రమేష్, చిన్నయ్య, రోశయ్య పాల్గొన్నారు.

గడ్డి దగ్ధంతో పశువుల మేతకు కొరత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా అనేక ప్రాంతాల్లో వరి నాట్లు నాటలేదు. వేసిన రైతులకు కూడా అధిక కూలి రేట్లను తట్టుకోలేక ముందుగానే హార్వెస్టర్లు వినియోగించి వరి కోతల చేపట్టారు. తద్వారా వచ్చిన గడ్డిని రైతులు పంట పొలంలోనే ఎద జిమ్మి దానిని నిప్పంటించి తగలబెడుతున్నారు. దీని కారణంగా పశువుల మేత కొరత తీవ్రంగా ఏర్పడనుంది. ఓ ప్రక్క హార్వెస్టర్ వినియోగంతో రైతులకు కొంతమేర ఖర్చులు భారం తగ్గుతున్నప్పటికీ పశు పోషకులకు మాత్రం ఇది తీవ్ర పరిణామాలను చూపించనుంది. గత ఏడాది జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వరినట్లు వేసినప్పటికీ పశువుల మేతకు ఎకరా గడ్డి రూ.10వేల వరకు ధర పలికింది. ఈ ఏడాది వరిసాగు తక్కువ కావటమే కాక వేసిన ప్రాంతాల్లో రైతులు గడ్డిని తగలబెట్టడంతో ఎకరా గడ్డి రూ.20వేలు పలికిన ఆశ్చర్యం లేదని పలువురు రైతులు వ్యాకరిస్తున్నారు. గతంలో రైతు వారీగా సొంత భూములు కలిగిన వారే అధికశాతం పశువులను మేపేవారు. కానీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా మారాయి. ఎస్సీ,



రైతులు పొలంలోనే తగులబెడుతున్న వరి గడ్డి

ఎస్టీ, బీసీలు మాత్రమే పశుపోషకులుగా ఉన్నారు. వీరిలో కూలి నాలి చేసుకుని పశువులను మేపుకుంటూ, కౌలు భూములు సాగు చేసుకుని జీవనం సాగించేవాళ్లే ఎక్కువ మంది ఉన్నారు. పాడి పశువులపైనే ఆధారపడి జీవించే బడుగు బలహీన వర్గాల వారికి మేత కొరత తీవ్ర భారంగా మారనుంది. గడ్డిని తగలబెట్టడంతో కొంతమేర వాతావరణ కాలుష్యం ఏర్పడే పరిస్థితి ఉన్నట్లు పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు సైతం దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దాఖలాలు లేవు. రైతులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో విష జ్వరాలకు సరిపడా మందులు అందుబాటులో

ఎంఎల్ఏ గొట్టిపాటి రవి

ఉండేలా చూడాలని కోరుతూ కలెక్టర్ పి రంజిత్‌బాషకు ఎంఎల్ఏ గొట్టిపాటి రవికుమార్ లేఖ వ్రాశారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు. గ్రామాల్లో ఆరోగ్య శాఖ అధికారులను సిద్ధం చేసి క్యాంపులు నిర్వహించాలని కోరారు.

విద్యార్థిని అభినందిస్తున్న శ్రీగౌతమి ఛైర్మన్ ఎం వెంకటేశ్వర్లు

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మార్టూరు వివేకానంద నెక్స్ట్‌జెన్ స్కూల్ నందు ఈనెల 8, 9, 10తేదీల్లో జరిగిన 42వ జూనియర్ అండర్ 19రాష్ట్ర స్థాయి పోటీల్లో 18జిల్లాల విద్యార్థులు పాల్గొన్నారు. బాపట్ల బాలుర జట్టు గుంటూరుపై 2-0తేడాతో గెలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ టీంలో ఇంకొల్లు శ్రీ గౌతమి జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థి అనిల్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జనవరిలో జరిగే జాతీయ షఉటింగ్ బాల్ పోటీలకు అర్హత సాధించినట్లు షఉటింగ్ బాల్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ ఐ బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పవని భాను చంద్రమూర్తి తెలిపారు. కాలేజీలో గురువారం జరిగిన అభినందన సభలో కాలేజీ చైర్మన్ ఎం వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కాట్రగడ్డ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎస్కె మోబిన్, జిల్లా కార్యదర్శి పిల్లి సురేంద్ర పాల్గొన్నారు.

సమావేశంలో కాంగ్రెస్ మైనారిటీసెల్ నాయకులు పి రాజేష్

కాంగ్రెస్‌తోనే మైనారిటీల సంక్షేమం

ప్రజాశక్తి - బాపట్ల

మైనారిటీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో గురువారం మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మౌజన్, ఇమామ్, ఖాజీలకు నెలకు రూ.12వేలు గౌరవ వేతనం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.4వేల కోట్ల బడ్జెట్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. పొరుగు రాష్ట్రం మైనారిటీల సంక్షేమానికి పాటుపడుతుంటే ఇక్కడి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మైనారిటీలను నిట్ట నిలువున ముంచారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ముస్లింలకు షాదీ తోఫా రూ.50వేల ఇస్తుంటే తాను అధికారానికి వస్తే షాదీ తోఫా రూ.లక్ష ఇస్తానని హామీలు ఇచ్చి అధికారానికి వచ్చాక మొండి చెయ్యి చూపారని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం తధ్యమన్నారు. కార్యక్రమంలో తాజు ద్దిన్, నజీర్ హుసేన్, ఆమానుల్లా బేగ్, ముజీబుర్ రెహమాన్, జిలాని, బుజ్జి, కరిముల్లా, నక్కల రాంబాబు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి బాపట్ల

ఈనెల 30న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి మున్సిపల్ టీచర్ల ధర్నాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అడుగుల శ్రీనివాసరావు, జడ వినయ్ కుమార్ కోరారు. విలేకర్లతో గురువారం మాట్లాడుతూ ఏడాదికాలంగా అపరిష్కృతంగా ఉన్న పీఎఫ్, సర్వీస్ రూల్స్, పదోన్నతులు, బదిలీలు, పోస్టుల అప్ గ్రెడేషన్, మెడికల్ రీయింబర్స్ మెంట్, అద్దెలు, కరంట్ బిల్లులు, ఆర్థిక పరమైన అరియర్స్ తోపాటు అనేక సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 30న ధర్నా జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, రేపల్లె మున్సిపల్ మానేజ్ మెంట్ పాఠశాలల ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు.

ఉపాధి పనులు చేపట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఉపాధి హామీ పనులను అనుబంధ శాఖల ద్వారా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఉపాధి హామీ చట్టం అమలుపై సమన్వయ కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా కూలీలందరికీ జీవనోపాధి కల్పించాలన్నారు. సహజ వనరులు సంరక్షించుకునేలా అభివద్ధి కార్యక్రమాల వైపు దష్టి సారించాలన్నారు. 19 మండలాల్లో ఎకరా విస్తీర్ణంలోని చెరువులన్నింటినీ అమత్ సరోవర్ కింద అభివద్ధి చేయాలన్నారు. అర ఎకరా విస్తీర్ణంలోని చెరువులను మినీ అమత్ సరోవర్ కిందకు మార్చాలన్నారు. మండలానికి 500 ఇంకుడు గుంతల చొప్పున 19 మండలాలలో ఇంకుడు గుంతలు తీయించాలన్నారు. మండలానికి కనీసం 200 ఎకరాలు చొప్పున ఉద్యాన పంటలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం ప్రాధాన్యత కల్పించాలన్నారు. పట్టు సాగు అభివద్ధి కోసం మల్బరీ తోటలను పెంచాలన్నారు. సాగునీటి కాలువల వెంట మొక్కలు నాటే కార్యక్రమానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అటవీ సంపద వద్ధి కోసం మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పాడిగేదెల ద్వారా గ్రామీణ ప్రాంత వాసులకు ఆదాయం పెరగడానికి ఉపాధి పనుల ద్వారా షెడ్ల నిర్మాణం చేపట్టాలనన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలతో ఉపాధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

కమిషనర్లతో ఆర్‌డి సమీక్ష

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జిల్లా పరిధిలోని మున్సిపల్ కమిషనర్లతో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ గుంటూరు రీజనల్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు గురువారం సమీక్ష నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన సమావేశానికి మున్సిపల్ కమిషనర్లు, ఆడిట్ అధికారులు హాజరయ్యారు. మున్సిపాలిటీల వారీగా ఆడిట్ అభ్యంతరాలు, పన్నుల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, కమిషనర్లు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ అత్యవసర సమావేశం

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం ఉదయం 11.30 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహిస్తున్నట్లు మేయర్ గంగాడ సుజాత గురువారం ఓ ప్రకనటలో తెలిపారు. ఈ సమావేశంలో మొత్తం 11 అంశాలతో కూడిన అజెండాపై చర్చ ఉంటుందన్నారు. సభ్యులంతా సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఒంగోలు కలెక్టరేట్ : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక డిసిసి కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జిల్లా అద్యక్షులు ఈదా సుధాకరరెడ్డి ఆదేశాల మేరకు ఎస్‌సి విభాగం రాష్ట్ర కో చైర్మన్ ఉద్దండి మల్లికార్జునరావు, శ్రీపతి సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నగర అధ్యక్షురాలు దాసరి నాగలక్ష్మి, జిల్లా ప్రధానకార్యదర్శి దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి, పిసిసి సభ్యులు రసూల్, కొప్పోలు సుబ్బారావు, తెలగలపూడి బుజ్జి, ఉంగరాల శ్రీను, పఠాన్ కరీముల్లా ఖాన్ , కరీం బేగ్ ,సామ్యేల్ పాల్గొన్నారు .

31లోపు పన్నులు చెల్లించాలి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

2023-2024 సంవత్సరం రెండో అర్ధసంవత్సరం ఆస్తిపన్నును ఈనెలాఖరు వరకూ వడ్డీ లేకుండా చెల్లించవచ్చని కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పన్నులు చెల్లించడానికి కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ కౌంటర్ అందుబాటులో ఉంటుందన్నారు. తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.

కొలిక్కి వచ్చిన ఓటరు దరఖాస్తుల విచారణ

- వచ్చిన దరఖాస్తులు 1,82,707
- అనుమతించినవి 1,53,968
- తిరస్కరించినవి 28,282
- కొత్తగా ఓటు వచ్చినవారు 61,193

ఓటరు దరఖాస్తులను విచారిస్తున్న అధికారులు (ఫైల్)

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఓటరు జాబితాలో సవరణలో భాగంగా బాపట్ల జిల్లా పర్చూరు నియోజవర్గం నుంచి పెద్దఎత్తున దరఖాస్తులు వచ్చాయి. ఫారం 7 దరఖాస్తుల విచారణను అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు సీరియస్‌గా తీసుకున్నారు. దీంతో అధికారులు పోలీస్ పహారా మధ్య ఓటరు దరఖాస్తుల విచారణ జరిపారు. విచారణకొలిక్కి రావడంతో అధికారులు దరఖాస్తుల విచారణకు సంబంధించి వివరాలు ప్రకటించారు. జిల్లాలో ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పుల కోసం 1,82,707 దరఖాస్తులు వచ్చాయి. విచారణ అనంతరం అధికారులు 28,282 తిరస్కరించారు. 1,53,968 దరఖాస్తులను అనుమతించారు. మరో 457 దరఖాస్తులను విచారించాల్సి ఉంది.

పర్చూరు నియోజకవర్గలో 40 వేల దొంగ ఓట్లు ఉన్నాయని అక్కడి నేతలు ప్రచారం చేశారు. టిడిపి సానుభూతిపరులకు చెందినవని భావించిన అధికార పార్టీ నేతలు ఒక్కొక్కరు 100 నుంచి 200 మేర ఫారం 7 దరఖాస్తులు చేశారు. మొత్తం 22,870 దరఖాస్తులు వచ్చాయి. విచారణ అనంతరం అందులో 12,384 దరఖాస్తులను తిరస్కరించారు. 10,468 ఓట్ల తొలగింపుకు చర్యలు తీసుకున్నారు. వీటిలో మరణించిన వారి ఓట్లు 4,500, డబుల్ ఎంట్రీలు 1000 వరకూ ఉన్నాయి. సుమారు 5 వేల ఓట్లు తొలగించారు. వేమూరులో 6,295, రేపల్లెలో 8,880, బాపట్లలో 5,846, అద్దంకిలో 7,207, చీరాలలో 7,428 ఓట్లను ఫారం 7 ద్వారా తొలగించారు. కోవిడ్ సమయంలో మృతిచెందిన వారి ఓట్లు అలాగే ఉన్నాయి. విచారణలో అత్యధికంగా మరణించిన వారి ఓట్లనే తొలగించారు. జిల్లాలో కొత్తగా 61,193 మందికి ఓటు హక్కు కల్పించారు. అద్దంకిలో అత్యధికంగా 12,883 ఓట్లు, వేమూరులో 9039,రేపల్లెలో 9961, బాపట్లలో 9967,పర్చూరులో 9385,చీరాలలో 9958 మంది కొత్తగా ఓటు హక్కుపొందారు.

జిల్లాలో నియోజకవర్గాల వారీగా వచ్చిన ధరఖాస్తులు

నియోజకవర్గం	వచ్చినదరఖాస్తులు	తిరస్కరించినవి	కొత్త ఓటర్లు
వేమూరు	23,055	1,947	21,090
రేపల్లే	30,852	2,644	28,142
బాపట్ల	24,347	1,451	22,835
పర్చూరు	42,547	15,979	26,484
అద్దంకి	33,287	3,519	29,618
చీరాల	28,619	2,742	25,799
మొత్తం	1,82,707	28,282	1,53,968

ఎన్యూమరేషన్‌లో వడపోత

- తుపానుకు 1999.38 హెక్టార్లే దెబ్బతిన్నదట
- రూ.2.82 కోట్ల పరిహారం
- లెక్కగట్టిన వ్యవసాయశాఖ

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

తుపాను నష్టం ఎంతనేది కొండను తవ్వి ఎలుకను బట్టిన చందంగా వ్యవసాయశాఖ తేల్చింది. ఎన్యూమరేషన్ ప్రక్రియను ఎట్టకేలకు పూర్తిచేశారు. నష్టాలను పూర్తిగా వడపోత పోశారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాలు అలా ఉన్నాయని తెలుస్తోంది. జరిగిన నష్టాన్ని పూర్తిగా అంచనావేసి రైతులను ఆదుకునేలా కనిపించలేదు. నష్టాలను భారీ కుదించారు. పంటలన్నీ పోయి రైతులు తీవ్రంగా నష్టపోతే దాన్ని పరిగణలోకి తీసుకోలేదు. కాకి లెక్కలు తేల్చారు. కేవలం 1990.38 హెక్టార్లలోనే 8 రకాల పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. 3775 మంది రైతులు బాధితులుగా గుర్తించారు. వీరికి ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ.2.82 కోట్లు సరిపోతాయని అంచనా వేశారు. ప్రభుత్వానికి నివేదిక పంపారు. వాస్తవ నష్టాలను అంచనాలల్లోకి రాలేదు. కారణం రాష్ట్రప్రభుత్వానికి పరిహారం భారంగా మారుతుందనే. వాస్తవానికి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పొగాకు రైతులు భారీగా నష్టపోయారు. 20వేల ఎకరాల్లో పొగాకు తోటలు ఎందుకు పనికిరాకుండా పోయాయి. మళ్లీనాట్లు వేశారు. అప్పటికే ఎకరాకు కనీసం రూ.25 వేల నుంచి రూ.40 వేల వరకూ పెట్టుబడి పెట్టారు. వీటిని ఎక్కడా పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించడంలేదు.వర్షాలకు ప్రాథమిక అంచనాలు ఈనెల7న ఇచ్చిన నివేదికలో 24,261 హెక్టార్లుగా గుర్తించారు. తర్వాత 11వ తేదీన 15,512 హెక్టార్లుగా తగ్గించారు. ఇపుడు పూర్తిస్థాయి ఎన్యూరేషన్‌లో కేవలం 1990 హెక్టార్లే మిగిలింది. వరి 1119.68 హెక్టార్లు, మొక్కజొన్న 207.41 హెక్టార్లు, కంది 1.66 ఎకరాలు, మినుము 326.95 హెక్టార్లు, పొగాకు 299.76 హెక్టార్లు, వేరుశనగ 2ఎకరాలు, నువ్వు 27.90 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు గుర్తించారు.

కలెక్టరేట్ వద్ద విఆర్ఎల నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నిరసన తెలుపుతున్న విఆర్ఎలు

గ్రామ రెవెన్యూ సహాయకులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు అధ్యక్షత వహించి మాట్లాడారు. విఆర్ఎలు గ్రామస్థాయిలో వెట్టి చాకిరి చేస్తున్నారని, ఇలాంటి క్రమంలో ముఖ్యమంత్రి విఆర్ఎలకు కొన్ని హామీలు ఇచ్చారన్నారు. తెలంగాణ తరహాలో పేస్కేలు అమలు చేస్తానని ,నామినీలకు విఆర్ఎగా గుర్తింపు ఇస్తామని, టిఎ రూ.500 పెంచుతూ హామీ ఇచ్చారన్నారు. విఆర్ఎలకు ఉద్యోగోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఒ ఆర్.శ్రీలతను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు గంటెనపల్లి శ్రీనివాసులు, నాయకులు టి.రాజీవ్ రెడ్డి, ఎస్.అల్లూరయ్య, ఎస్‌కె.చాంద్ బాషా, జి. క్రాంతి దీపక్, కె.ఫణికుమార్, జి.నరసింహులు, కె.నాగమణి, డి.కొండమ్మ, విఆర్ఎలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు

సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అన్ని విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. గురువారం 9వ రోజు సమ్మెకు జిల్లా జెఎసి అధ్యక్షులు ఎం.హరిబాబు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఇఒ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ బాబు, మద్దిపాడు ఎంఇఒలు ఆంజనేయులు, శ్రీనివాస్, జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.కళ్యాణి, ఎన్.మధు, నరసింహం తదితరులు పాల్గొన్నారు.